# ః ధనుర్మాసోత్సవమ్ ః శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ః

**ః రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 24.12.2021 ః**

**ః సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ః**

**ః గానం : డా॥ కొల్లూరు వందన బృందం, అధ్యాపకురాలు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ః**

**01.** పల్లవి : మానినీ ఓ మామ పుత్రికా ।
మణిఖచిత కవాటము లిటు తెరువ వేమిక ॥

॥ మానినీ ॥

**02.** చరణం : నిరుపమ రత్నములు పొదివి నేర్పుచూపు సౌధంబున ।
తిరువళికలు చుట్టూ వెలుగ దివ్య పరిమళమ్ముల‌తో ।
చెలువ లరెడి పానుపుపై చెక్కిట చెయినిడి హాయిగ ।
కులుకుచు పవళించితివా కూకలిడిన పలుకవేల ॥

॥ మానినీ ॥

**03.** చరణం : పిలిచిన పలుకక ఉండెను పిలువరాదె అత్తా నీవు ।
కలికి పలుకు విననేరని గాఢ నిద్ర నుండె నేమొ ।
నేరని మూగతనంబో నెరజాణకు చెవుడేమొ ।
నేరుపుతో నెవ్వరైన నెలత నడ్డగించిరేమొ ॥

॥ మానినీ ॥

**04.** చరణం : వైకుంఠాధిపతియనుచు ప్రకటిత మాయావిలాసు ।
అకలంకులనంత నామమనుసంధానము చేయగ ।
సకలలోక నాథుడైన స్వామి కటాక్షించునుగా ।
సకియా లే లెమ్మా ఇక సరగున మాతో గూడగ ॥

॥ మానినీ ॥

\- - -